Regd. No. H 18 విడి ప్రతి 0-30 పై. 22-8-69 శుక్రవారం

మార్చబడినది:—
షా ఫీ స్టోర్సు
ఫోన్ : 746
నెం. 16, చెంచురామానాయుడువీధి, గన్‌సుబేదారుపేట – నెల్లూరుకు మార్చబడినది. మా ఖాతాదారులు గమనించి మాకు తగు ప్రోత్సాహము నిస్తారని కోరుచున్నాము

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు
సంపుటి 41 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 34

From 26-8-69 Tuesday
NELLORE
SRI LEELA MAHAL
Rose Mary's
Babay
(ONLY FOR ADULTS)
Extreme Love &
Colour Picture

# కాంగ్రెస్ చీలితే గీలితే—

## 'సోషలిస్టు' ముఖ్యమంత్రిగా బ్రహ్మానందరెడ్డి; ఆయన 'సోషలిస్టు' అనుచరబృందం!

రాష్ట్రపతిగా సంజీవరెడ్డిగారి ఎన్నిక జరిగినా గిరిగారి ఎన్నిక జరిగినా మన రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద మార్పులేమీ వుండక పోవచ్చును.

సంజీవరెడ్డిగారు గెలిచినా, గెలవక పోయినా కాంగ్రెస్‌సంస్థ రెండుగా చీలడం దేశమంతటా కూడా తథ్యం. కాంగ్రెస్‌సంస్థ చీలినా, చీలకపోయినా, బ్రహ్మానందరెడ్డి గారు ప్రధాని ఇందిరా అనుచరులుగా వుండాలనడంలో సందేహంలేదు.

సంజీవరెడ్డిగారు గెలిచి, కేంద్రంలో ఇందిరాగాంధీ మంత్రివర్గం పతనం చెందినా ఆంధ్రలో బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గానికి చలనముండదు. రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీలో సంజీవరెడ్డి అనుయాయులు అల్పసంఖ్యాకులు. సంజీవరెడ్డిగారు ఓటమిని పురస్కరించుకొని వీరంతా బ్రహ్మానందరెడ్డిగారికి వ్యతిరేకులైపోయినా మంత్రివర్గ సుస్థిరతకు భంగంకలగకపోవచ్చును. అసలు వీరంతా సంజీవరెడ్డిగారి కోసమని రాజకీయ అరణ్యవాసంలోకి పోతారనుకోవడం కూడా భ్రమే. సంజీవరెడ్డిగారు వద్దని చెప్పినా, వీరిలో పలువురు మంత్రివర్గంలో చేరిపోయారు. రేపు సంజీవరెడ్డిగారి నాయకత్వాన్ని కూడా వీరు త్యజించవచ్చును.

ఆగస్టు 16 న రాష్ట్రపతి పదవికి పోలింగు జరిగింది. అంతకు రెండురోజుల ముందు హోం మంత్రి జలగం వెంగళరావుగారు కాంగ్రెస్ అధికార అభ్యర్థికి అనుకూలంగా ఓటర్లను సమీకరించడానికి ఎంతో ప్రయాసకోర్చి కృషిచేశారు. వీరికి వ్యతిరేకంగా తిమ్మారెడ్డి, విజయభాస్కరరెడ్డి గారలు గిరిగారికి అనుకూలంగా యత్నం చేశారు. ఈవిషయం తెలిసికూడా ముఖ్యమంత్రి మౌనంవహించారు. కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో సంజీవరెడ్డిగారికి వోటు వేయమని విజ్ఞప్తిచేయడంమినహా, ముఖ్యమంత్రిగారు మరే ప్రయత్నమూ చేయలేదు. కాంగ్రెస్ సభ్యులు కాంగ్రెస్ అభ్యర్థియైన సంజీవరెడ్డిగారికే వోటుచేయాలని పార్టీ విప్ జారీ అయిందని వెంగళరావు ప్రభృతులు ప్రచారంచేస్తూంటే, విప్ లాంటిదేదీ యివ్వడం జరగలేదని తిమ్మారెడ్డి ప్రభృతులు స్పష్టపరచారు. కడకు ఆగస్టు 16 తేదీన తిమ్మారెడ్డి ప్రభృతుల ప్రవర్తనపట్ల నిరసనగా వెంగళరావు గారు మంత్రిపదవికి రాజీనామాచేశారని పుకార్లు బయల్దేరాయి.

ఏమైనా గిరిగారికి కాంగ్రెస్‌పార్టీనుంచి కనీసం 60 కి పైగా వోట్లు లభించివుండాలి.

కాంగ్రెస్‌సంస్థ రెండుగా చీలిపోయిన తర్వాత, బ్రహ్మానందరెడ్డిగారు సోషలిస్టుగా ముఖ్యమంత్రిత్వ బాధ్యతలను నిర్వర్తిస్తారు. వారికి అండగా, పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, కె. విజయభాస్కరరెడ్డి, రాజాసాగి సూర్యనారాయణరాజు, రాజా రామచంద్రారెడ్డి (సావన్నపేటరాజా) బుర్రి బాబు, జె. వి. నరసింగరావులాంటి ''సోషలిస్టులు'' వుంటారు.

అభివృద్ధి నిరోధకులను, మితవాదులను కాంగ్రెస్‌నుంచి తరిమివేసి, స్వచ్ఛమైన సోషలిస్టు ఆశయం ప్రాతిపదికగా

**మా హైదరాబాదు విలేఖరి**

కాంగ్రెస్‌ను పునరుత్తేజింప చేయాలని శ్రీమతి ఇందిరాగాంధీ సంకల్పమైతే పై నుదహరించిన వారికంటే చిత్తశుద్ధిగల సోషలిస్టులు ఆంధ్రలో ఆమెకు లభ్యం కావడం దుస్తరం. అంటే ఏ ''పోలరైజేషన్'' కోసం కేంద్రంలో ఈ తతంగ మంతా జరుగుతున్నదో ఆ ''పోలరైజేషన్'' ఆంధ్రకు సంబంధించినంతవరకు జరగదన్నమాట.

* * *

వారం పదిరోజులనుంచి రాజధానిలో ప్రశాంతత నెలకొని ప్రజలు స్వేచ్ఛగా తిరగగలుగుతున్నారు. సినిమాహాళ్ళలో, కాఫీహోటళ్ళలో, బస్సులో జన సమూహాలు మళ్ళీ మామూలుగా కనిపిస్తున్నాయి. రాజవీధులు మళ్ళీ కళకళలాడుతున్నాయి

ఈనెలాఖరుకి కొనసాగి సాధారణ స్థితి ఏర్పడి విద్యాలయాలు తెరిచేరోజు త్వరలో

—తరువాయి 12 వ పేజీలో



## అభినందనలు

రాష్ట్రపతిగా ఎన్నికైన శ్రీ వి. వి. గిరిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. శ్రీ గిరి ఆంధ్రుడు కావడం, నెల్లూరు వియ్యంకుడు కావడం ప్రత్యేకంగా ఆనందదాయకమైన విషయం.

శ్రీ గిరి హోరాహోరీ పోటీలో గెలుపొందినవారు కావచ్చు; దాదాపు సగంమంది ఓటర్లు వారి అభ్యర్థిత్వాన్ని బలపరచి వుండకపోవచ్చు. కాని, ఎన్నికైపోయిన తర్వాత వారు అందరికీ రాష్ట్రపతి; అందరి గౌరవానికి పాత్రులు.

రాష్ట్రపతిత్వానికి వారెంతగానో అర్హులు. 75 ఏళ్ల వయోవృద్ధులు, జ్ఞానవృద్ధులు, కొండంత అనుభవము, సుదీర్ఘమైన సేవాత్యాగజీవితముగల వ్యక్తి. సమదర్శకత్వము, న్యాయపక్షపాతము, నిష్కాపట్యము గల నాయకులు. కాంగ్రెస్ వాది, గాంధీశిష్యులు. ఆంధ్రరాజకీయాలలో ప్రకాశంపంతులు అనుచరులు. గురుతరమైన రాష్ట్రపతి బాధ్యతలను రాగద్వేష, పార్టీవర్గరహితంగా నిర్వహించగల ధీమంతుడు.

నాణ్యతకు – మన్నికకు ప్రఖ్యాతి గాంచిన
మఫత్‌లాల్ వస్త్రములకు నెల్లూరు పట్టణములో
మిల్లువారి అనుమతి పొందిన
మఫత్‌లాల్ గ్రూప్‌మిల్సు
★★★★ షో రూమ్ ★★★★
ట్రంకురోడ్డు (ఆంధ్రబ్యాంకుప్రక్కన) నెల్లూరు
దయ చేయ ప్రార్థన
ఇది ఒక్కటియే మిల్లువారిచే
అనుమతిపొందిన షాపు
ఇచ్చటనే నమ్మకముగా అన్ని వస్త్రములు మిల్లురేట్లకే లభించును.
☞ అన్యథా జరుగు ప్రకటనలు చూచి నమ్మవద్దు.
—అనుమతిపొందినవారు తొండెపు బ్రదర్స్.

ॐ
Phone : 112 P. P.
రామకృష్ణ ఫైనాన్సు కార్పొరేషన్
5/298, మెయిన్‌రోడ్డు–స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2
మా యీ ఆర్థిక వ్యాపార సంస్థకు 25–8–69 తేది సోమవారం రాత్రి 7-30 పైన 8-30 గం॥ లోగా ప్రారంభోత్సవం జరుపుటకు నెల్లూరు పురపాలక సంఘాధ్యక్షులు
శ్రీ ఆనం వెంకటరెడ్డిగారు
అంగీకరించిరని తెలుపుటకు సంతోషించుచున్నాము. తామెల్లరు విచ్చేసి సదరు కార్యక్రమం విజయవంతంచేయ ప్రార్థితులు.
మేము నెలసరి వాయిదాలపై ఈ క్రింది చీటీలను ప్రారంభించనున్నాము. వ్యాపార సంస్థలు, వ్యక్తులు వాటిలో విరివిగా పాల్గొని వాటి పూర్తి ప్రయోజనమును పొందగలరని ఆశిస్తున్నాము.

| చీటీమొత్తం | వాయిదాలసంఖ్య | కంపెనీకమీషన్ |
|---|---|---|
| రూ. 10,000/- లు | 20 | 2 % |
| రూ. 5000/- లు | 20 | 2½% |
| రూ. 2000/- లు | 20 | 3 % |

మా సంస్థయొక్క ఇతర కార్యక్రమములు:-
(1) సెక్యూరిటీపై అప్పులిచ్చుట.
(2) ఫిక్సెడ్ డిపాజిట్లు తీసికొనుట.
(3) సేవింగ్సు కం–బెనిఫిట్ స్కీము.
ఇతర వివరములు మా ఆఫీసునుండి పొందవచ్చును.
ఇట్లు - భాగస్థులు
(1) నూనె శేషాచలంశెట్టి. (2) యద్దపల్లి వెంకటేశ్వర్లు.
(3) పసుమర్తి శేషాచలం. (4) పోలేటి సూర్యనారాయణ.
(5) పసుమర్తి సుబ్రహ్మణ్యం. (6) శ్రీరాం వెంకటేశ్వరరావు.
(7) పత్తి శివరామయ్య.

## హైదరాబాదు లేఖ

(మొదటిపేజీ తరువాయి)

పెన్నుందని ప్రభుత్వం ప్రజలు గాఢంగా నమ్ముతున్నారు. కాని యువకుల్లో, విద్యార్థుల్లో ఇంకా ఆగ్రహం తగ్గలేదు. ఆందోళనతగ్గినప్పటికి అసంతృప్తిపోలేదు. పైగా అసంతృప్తి, ఆగ్రహంమూలంగా యువకులు హింసాత్మకచర్యలకు బాంబు ప్రయోగంలాంటి విధ్వంసక చర్యలకు పూనుకునే చిహ్నాలు కనిపిస్తున్నాయి. నగరంలో బాంబుప్రేలుడు సంఘటనలు అప్పుడే చాలా జరిగాయి. ఇది జిల్లాలకు కూడా ప్రాకకుండేమో చెప్పలేము.

ఏమైనా ప్రభుత్వంమాత్రం ఆందోళనను అణిచివేయగలిగానని సంతృప్తి చెందుతున్నట్టు కనిపిస్తున్నది. చెన్నారెడ్డిలాంటి ముఖ్యమంత్రికి అనుకూలమైన శాసనసభ్యులుకూడా కైదీలనువిడుదలచేయాలని, ఆందోళననాయకులతోచర్చలు జరపాలని, ఆదనపు నిధులలాంటి తెలంగాణా సమస్యలపై తక్షణ నిష్పాక్షిక, పరిష్కారం జరగాలని కోరుతున్నారు. ప్రభుత్వానికైన దీనిప్రభావం కనిపించడంలేదు.

—

## ఈవారం విశేషాలు

( 2 వ పేజీ తరువాయి )

కానవచ్చింది. ప్రపంచదేశాలు ఎంతో వేగంగా అభివృద్ధిచెందుతూ, కంప్యూటర్లు గంప్యూటర్లపాత్ర ఎక్కువవుతుంటే-మన వోట్ల లెక్కింపు 'నత్తనడక'లోనే, రెండెడ్ల బండివేగంతోనే కొనసాగి ఫలితం ప్రకటనకు కరెక్టుగా 11 గంటలు పట్టిందంటే ఎంత శ్రమపడ్డారో? సుమారు 20 శతాబ్దా-

బ్దాల 11-30 గంటలకు ప్రారంభమైన వోట్ల లెక్కింపు రాత్రి 10-30 దాకా కొనసాగింది, జనంలో నస్పెన్సును జనమ దింపజేసింది. ఆరోజంతా దేశజనాభా ముఖ్యంగా నగరాల్లోని ప్రజలు రేడియోల ముందర కూర్చొని తమ పనులు మాను కొని ఫలితంకోసం ఎంతఆదుర్దాగా కాలం గడిపారో "ఎలక్షన్ కమిషన్" అధికారులు ముందుగా వూహించుకోలేక పోవడం దురదృష్టకరం.

మొత్తం 17 రాష్ట్రాల అసెంబ్లీలు, ఒక పార్లమెంటు సభ్యులలో పోలైనవోట్లు 4047 రెండోలెక్కింపులో లెక్కించవలసిన 554 వోట్లు కల్పి మొత్తం 4601 వోట్లను మనవాళ్ళు 11 గంటలసేపు లెక్కించుకుంటూ కూర్చున్నారంటే ఏమనాలి? మన దేశవాళీ నత్తనడక విధానాలకు యిదొక చిన్న మచ్చుతునకగా పేర్కొనవచ్చునేమో! మొత్తం 18 బ్యాలెట్ పెట్టెలకూ 18 ప్రత్యేక బృందాలనువేసి లెక్కింపుజరిపి, రెండుగంటల వ్యవధిలో ఫలితం బయటపడేసివుంటే ఎంతబాగుండేది! అదివిధంగాని టైమ్ వేస్టుగాకుండా చురుకుగా, వేగంగా పనులుచేయడమనేది మన దేశాచారం కాదుగదా! ఇదీగాక 16 తేదీన్యాడో జరిగిన ఎన్నికకు సంబంధించిన లెక్కింపు జరపడానికి మనవాళ్ళు 20 తేదిదాకా టైము తీసుకున్నారు!

### లెక్కింపు వివరాలు

అసెంబ్లీలకీ, పార్లమెంటుదీకల్పి మొత్తం పోలైన 4047 వోట్లలో చెల్లకుండాపోయిన 80 వోట్లుపోను మిగతా వోట్ల మొత్తం విలువ: 8,86,387; ఇందులో గిరిగారికి పోలైనది: 4,01,515; సంజీవరెడ్డికి వచ్చినది: 3,13,548; దేశ్ ముఖ్ గారికి వచ్చినది: 1,12,769. ఇతరులకు వచ్చినది: 8,505.

పోటీచేసిన మొత్తం 15 మంది అభ్యర్థుల్లో ఏఒక్కరికి అసలు ఒక్కవోటైనా పడక పోవడం లేదు!

మొదటి లెక్కింపులో సంజీవరెడ్డికన్నా గిరికి 87,967 వోట్ల మెజారిటీ వున్నా మొత్తంపోలైన వోట్లలో గిరి సగంకంటే ఎక్కువ (అబ్సల్యూట్ మెజార్టీ) రానందున రెండో లెక్కింపుకూడా చేయవల్సివచ్చింది. దేశ్‌ముఖ్‌కూ, ఇతరులకూ పోలైన మొత్తం వోట్లు 1,21,274 (బ్యాలెట్ పత్రాలు 554) ప్రత్యేకంగాతీసి, వీటిలో రెండో ప్రిఫరెన్సు వోట్లు (అంటే రెండోఅభ్యర్థిగా మార్కుచేసినవి) తీసి లెక్కించడమన్న మాట.

ఈ రెండోలెక్కింపు అనంతరం గిరిగారికి వచ్చిన మొత్తంవోట్లు: 4,20,077; సంజీవరెడ్డి కొచ్చినది: 4,05,427 అంటే 14650 మెజార్టీతో గిరిగారెన్నికైనారు.

మొదటి లెక్కింపులో సంజీవరెడ్డిపై గిరికున్న 87967 మెజార్టీ రెండో లెక్కింపు తర్వాత 14650 కి తగ్గిపోయింది. అంటే రెండో లెక్కింపులో గిరిగారికి 18,562 వోట్లు రాగా సంజీవరెడ్డిగారికి 89,679 వోట్లు వచ్చాయన్నమాట.

—


Dear Students! Do you want best coaching in English, Maths., & Science! Then, please, join

**SRI VANI TUTORIAL COLLEGE,**

MANTAPAL St., NELLORE. (ESTD: 1950).

FOR

Inter, P. U. C., 7th Form., S. S. C., Matric.

Moderate Fees.


## నలుబోలు తేజోవాణి అకాలమరణం





జననము 9-8-62 నవమి ఉదయం 8 గంటలకు.
మరణము 8-8-69 నవమి ఉదయం 8 గంటలకు;

చిట్టితల్లి వాణి! చేరావ స్వర్గమ్ము
ఎనిమిదేళ్ళు నిండ్ల యింతలోనె!
వచ్చియీడదాక వక ముద్దుబెట్టిళ్ళు
అలమటింపసాగిరమ్మ నాన్న!

చిరంజీవి (N. Tejovani) తేజోవాణి (నలుబోలు వెంకటకృష్ణారెడ్డి - సరోజనమ్మగారల ఏకైక పుత్రిక) కోవూరులోని "వాణి" విద్యా, సేవా సంస్థల సంస్థాపకురాలు పై తేదిన హఠాన్మరణము చెందిరని తెల్పుటకు చింతించుచున్నాను. ఈమె పేర (1) ఒక బాలుర హాస్టలు (2) ఒక బాలికల హాస్టలు (3) ఒక అప్పర్ ప్రైమరీస్కూలు స్థాపించి ఎంతోమందికి విద్యాదానము చేయుచుండిరి. ఈ బాలిక మరణము, ఆమె తల్లిదండ్రులకు, విద్యాలోకమునకు ఎంతో లోటు. ఈమె తల్లిదండ్రులు తమ ఏకైకపుత్రికా మరణశోకముతో సంస్థలను పాడుచేయక జరుపుదురని కోరుచున్నాను. ఈమె ఇంత చిన్నవయస్సులో చేసిన ధర్మమైనపనులు ప్రత్యక్షముగా చూచిన వారందరూ తల్లిదండ్రులను పరామర్శించి మీబిడ్డ స్వర్గమునకే పోయినదని వారిని ఓదార్చుచున్నారు. ఈమె ఆత్మకు పరమేశ్వరుడు శాంతిని ప్రసాదించుగాక!

ఇట్లు,
పొందూరి పాండురంగారావు,
వాణీ సంస్థల అధికారి — కోవూరు.



# శ్రద్ధాంజలి

ప్రజాభిమాని, సహృదయులు, గుప్తదాత
పట్టణ జనసంఘాధ్యక్షులు

కీ॥ శే॥ పొన్నలువారు శ్రీనివాసులురెడ్డి బి.ఎ., గారు (29 సం.)

10-8-'69 ఆదివారం
గూడూరులో వారి స్వగృహమునందు దివంగతులైరి
వారికివే మా ప్రగాఢ శ్రద్ధాంజలులు.

ఇట్లు
మాగుంట కోటారెడ్డి క్లబ్ సభ్యులు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore, (A. P.)